# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 16-06-2025 పేజీలు : 6


# అన్నదాతలకు తీపి కబురు!

వరంగల్ : వానాకాలం సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం రైతులకు తీపి కబురు చెప్పే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూ ల్ రానుండటం, పల్లెలతో ముడిపడి ఉన్న ఎన్నికలు కావడంతో రైతుభరోసాను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఈనెల 16న మధ్యాహ్నం క్యాబినెట్ మీటింగ్‌తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఎం నిర్ణయం ప్రకటిస్తారని రైతులంతా ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల్లో భాగమైన జిల్లాపరిషత్, మండలపరిషత్ పాలకవర్గాల ఎన్నికల అనంతరం గ్రామ పం చాయతీలకు సర్పంచ్, పట్టణాలకు మునిసిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలో రైతుభరోసా సాయం మంజూరుపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. గత యాసంగిలో కేవలం నాలుగు ఎకరాల వరకే ప్రభుత్వం రైతుభరో సా నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. దీంతో మిగతా రైతులంతా నిరుత్సాహం చెందారు. అయితే ఈసారి రైతుభరోసా కోసం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకొని ఎకరాలతో నిమిత్తం లేకుండా అందరి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చర్చ సాగుతోంది.

మిగతా 6లో...




## మేము ఊరికిచ్చి కొడితే
# జిల్లాలో ఒక్కరు ఉండరు..

### మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులపై నాయిని ఫైర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజాజ్యోతి) :

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

మిగతా 6లో...

## గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్న పోలీస్ కమిషనర్


4 లో..

## సైన్స్ మనిషి కంచ కట్టయ్య యాది సభ స్థలాన్ని పరిశీలించిన

### తేజావత్ బెల్లయ్య నాయక్ తెలంగాణ స్టేట్ ట్రైకా చైర్మన్

**చెన్నారావుపేట జూన్15( ప్రజా జ్యోతి):** ప్రొఫెసర్ కంచ ఐలయ్య ను పరామర్శించి రేపు పాపయ్య పేటలో నిర్వహించే సైన్స్ మనిషి కంచ కట్టయ్య యాది సభ ఏర్పాట్లను పరిశీలించారు. వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం పాపయ్య పేట, గ్రామానికి చెందిన ఉస్మానియా ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య, గతవారం మరణించారు వారి జ్ఞాపకార్థంగా గుడ్ షెఫర్డ్ స్కూల్ పాపయ్యపేటలో యది సభను నిర్వహించనున్నారు. ఒక మరు మూల ప్రాంతం ఉండి సైన్స్ మరియు టెక్నాలజీ గురించి తెలుసుకొని గుండెకు సంబంధించినచికిత్స వాల్స్ వేసి జీవితాన్ని జయించినా కట్టయ్య ఫోటో కి పూలు వేసి నివాళ్ల అర్పించారు ఈ కార్యక్రమం లో గుగులోతు వెంకటే నాయక్ ఎస్టీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ గుగులోతు హరి నాయక్ టీచర్ మేకల వీరన్న బీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్ ఎస్టీ సెల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు లింగాల వీరభద్రు బీసీ సెల్ మహబూబాద్ గుగులోతు రవీందర్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఐలయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్ టాక్సీ యూనియన్ అధ్యక్షునిగా పటేల్ రాజు నియామకం

**పర్వతగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల నూతన కార్ టాక్సీ యూనియన్ అధ్యక్షులుగా పటేల్ రాజు, ఉపాధ్యక్షులుగా దొంతర పోయిన రాకేష్, కార్యదర్శిగా మదూరి రాము, కోశాధికారిగా గూడెల్లి ప్రశాంత్ ఎన్నికల ద్వారా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులు పటేల్ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా యూనియన్ పరంగా ఎలాంటి సమస్యలు ఇబ్బందులు ఎదురైన ముందుండి పరిష్కరించే విధంగా పనిచేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసాని భాస్కర్, సాంబరాజు, సిద్దు, అంబటి కుమార్, బందారపు సాంబరాజు, చిరుత రాజు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కర్నె రవీందర్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

### పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ

**వరంగల్ సిటీ, జూన్15(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి నాయకులు కర్నే రవీందర్ 50వ జన్మదిన వేడుకలు ఆదివారం నగరంలోని శంభునిపేటలో ఘనంగా నిర్వహించారు. 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీలో కర్నె రవీందర్ నివాసంలో జరిగిన వేడుకలకు భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు మరియు పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమం చేపట్టినందుకు రవీందర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల అధ్యక్షులు, పెద్దలు తోట రవీందర్, మంద శ్రీనివాస్, కత్తి సాంబయ్య, ఎలుగు రవికుమార్, కత్తి ఎల్లా గౌడ్, వలుపదాస్ కృష్ణ, కర్నె వాసుదేవ్, బోరిగం నాగరాజు, అర్జున్ గౌడ్, బైరి నాగరాజు, శేర్ల అనిల్ కుమార్, ఆకుతోట రాజు, సుభాష్ రావు, శ్రీనివాస్ గుప్తా, విజయ్, గంగరాజు, గంధ గోపి, సంజీవ్, నిహారిక, సామ్రాజ్, ఎల్లయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## తనను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నక్క రాజు

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు మండలంలోని బండారుపల్లి శివారులో సర్వే నెంబర్ 573/24 లో తాను 2023 సంవత్సరంలో 0-20 గుంటలు భూమి కొనుగోలు చేసినట్లు,ఇట్టి భూమిలో పలువురు తనపై కుట్ర చేసి తరచూ ఇబ్బందులు పెడుతున్నారనినేస్తంఫౌండేషన్ వ్యవస్థాపకుడునక్కరాజుఒక ప్రకటనలో తెలిపారు.బండారుపల్లికి చెందిన సముద్రాల రమేష్ అనే వ్యక్తి తరచూ తన భూమి మీదకు వస్తూ ఆ భూమిని తాను కౌలుకు తీసుకున్నానని తనతో అంటూ తనను భూమిపైకి



వెళ్ళకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని పేర్కొన్నారు.ఆ భూమి నేను కొన్నానని అంటే నీకు అమ్మిన వారిని అడుక్కోపో అని ప్రతిసారి ఇబ్బందులకుగురిచేస్తున్నాడనిఅన్నారు.సముద్రాల రమేష్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ములుగు పోలీసు స్టేషన్ లో సైతం పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.ఉన్నతాధికారులు వాస్తవాలను పరిశీలించి సముద్రాల రమేష్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా రాంరెడ్డి జన్మదిన వేడుకలు

### - అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ

**మరిపెడ,జూన్15(ప్రజాజ్యోతి):** చిన్నగూడూరుమండల కేంద్రంలోని రావుల రాంరెడ్డి నివాస గృహంలో ఆదివారం ఆయన జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యే,ఎంపీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం సురేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కెప్టెన్ లక్ష్మీకాంత్ రావు,హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ హాజరై రావుల కు అభినందనలు తెలిపారు.రాంరెడ్డి 90వ జన్మదిన వేడుక సందర్భంగా అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా రాంచంద్రు నాయక్ మాట్లాడుతూ రావుల రాంరెడ్డి నిస్వార్థ సేవకునిగా,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా,ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అన్నారు.జన్మదిన వేడుక సందర్భంగా అభిమానులు కార్యకర్తలు, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించి వారి దీవెనలు అందుకున్నారు.ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,తొర్రూరు డిఎస్పి కిషోర్, సీఐ రాజ్ కుమార్,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మెరుగు సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలలో గొల్లకురుమలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

### -గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) మండల కమిటీ డిమాండ్



**రఘునాథపల్లి, జూన్ 15 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలంలోని వెల్లి. అశ్వరావుపల్లి, జఫర్ గూడెం గ్రామాలలో మూడో రోజున గొర్రెల మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశాలు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గుండా వెంకటయ్య, గద్ద రాజులు పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గొల్లకురుమల ఓటర్ సంఖ్య వేలలో ఉన్నారు. కానీ ఎన్నికలు వచ్చేసరికి వార్డులనుండి మొదలు కొని ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ. ల కాడికి వచ్చేసరికి సున్న శాతంలో ఉంటున్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఎన్నికల ముందు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో గొల్లకురుమలు ఉన్నారు వారందరికీ 100% న్యాయం చేస్తామని ఉచిత హామీలు ఇచ్చి ఓడ దాటేదంక ఓడ మల్లయ్య, ఓడ దాటినంక బోడ మల్లయ్య అన్నచందంగా పాలకులు గొల్లకూరుమలను మోసం చేస్తున్నారు. రాష్ట్ర%శీ%లో ఆలేరు నియోజకవర్గంలో గొల్లకురుమల కుటుంబంలో జన్మ%శీ%చిన బీర్ల ఐలయ్య గారు ఏమ్మెల్యే గెలిస్తే ఆయనకు కనీసం మంత్రి పదవి కూడ ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి ధరించిన పరిస్థితి లేదు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మా గొల్లకురుమల సత్తా చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ద్యావర మల్లయ్య. రావుల అశోక్, మరాఠి జంపన్న, గోదాల కనుకయ్య, కావటి మహేందర్, కావటి రాజు, ఎల్లబోయిన యాదగిరి, కోడెల శ్రీను, కోడెల రాజు, దండిగ కుమార్, ఉకిలా సంపత్, తోటకూరి రాజు.దండిగ రాములు,గాజుల రాములు,వంగాల కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి "బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డు - 500"

**వరంగల్, జూన్ 15 (ప్రజాజ్యోతి)::**
డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి "బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డు - 500" అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలలో అపూర్వమైన నిబద్ధతతో సేవలందించిన అత్యుత్తమ 500 మంది వైద్యులను గౌరవించే నిమిత్తం సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన "బిగ్గెస్ట్ డాక్టర్ అవార్డ్స్ %-% 500" కార్యక్రమంలో హనుమకొండకు చెందిన సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ఆర్థో ప్రొఫెసర్ డా. పెసరు విజయచందర్ రెడ్డి ఎంపికయ్యారు. వైద్యవృత్తిలో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన డాక్టర్ విజయచందర్ రెడ్డి, కాకతీయ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గా, ఆ తర్వాత ఆర్విఎం మెడికల్ కాలేజీలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా, మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ప్రజలకు అద్భుతమైన సేవలు అందిస్తూ వచ్చారు. అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా, మరియు దక్షిణ భారతదేశ ఆర్థోపెడిక్ సర్జన్ల సంఘం (ఓయాసిస్) కు ప్రెసిడెంట్ ఎలక్ట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ పురస్కారం డాక్టర్ల నైపుణ్యం, కృషి, ప్రజా సేవలకు గుర్తింపుగా రాష్ట్ర స్థాయిలో ప్రదానం చేయబడుతుంది. ఈ అవార్డులను సుమన్ టివి దేశవ్యాప్తంగా తన 8 కోట్లకు పైగా డిజిటల్ ఫాలోవర్ల ద్వారా విశాలంగా




ప్రజల్లోకి చేర్చుతోంది. ఈ అవార్డును హైదరాబాద్ హెచ్ఐసిసి నోవోటల్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ విజయచందర్ రెడ్డి స్వీకరించారు. ఈ అవార్డు వరంగల్ ఉమ్మడి జిల్లా వాసులందరికీ గర్వకారణంగా నిలిచింది. ఈ గుర్తింపు యువ వైద్యులలో స్ఫూర్తిని నింపుతుందని, వైద్య రంగంలో కొత్త ఆవిష్కరణలకుదోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రపంచ సీనియర్ సిటిజన్స్ వేధింపుల నివారణ దినోత్సవ ర్యాలీ




**చెన్నారావుపేట జూన్15( ప్రజా జ్యోతి):**
ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వృద్ధులను వేధించుట, నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. ఈ విషయాలను ఇతరులతో చెప్పుకోలేక కాలం గడుపుతున్నారు, ఈ పరిస్థితి తీవ్రతను గుర్తించి అనేక సామాజిక సంస్థలు, కార్యకర్తలు ఆలోచించి ప్రతి సంవత్సరం జూన్ 15న "ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం" పాటించాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ ర్యాలీలో నినాదాలు చేస్తూ, సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, మరియు జున్నోతుల రామ్ రెడ్డి, తాళ్లపెల్లి కొమ్మలు, గట్ల కృష్ణ, ముత్యం సాంబయ్య,పత్తి అనంతరెడ్డి, డాక్టర్ నరసింహారావు, సిద్ధ కుమార స్వామి, మరియు అనేకమంది సంఘ సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ రెడ్డి గారు మరియు వారి సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఉచిత నేత్రవైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**తొర్రూరు, జూన్ 15 ( ప్రజా జ్యోతి ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రతినెల నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాలను విశ్రాంత ఉద్యోగులు ,వారి కుటుంబ సభ్యులుసద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి సూచించారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం ఆవరణలో ఆదివారం హనుమకొండ కు చెందిన శరత్ నేత్ర వైద్యశాల సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘం, శరత్ నేత్ర వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రతినెలా ఉచిత నేత్రవైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించగా ముగ్గురు కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారని ఆయన పేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నూరు కోటయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్, సంఘం ప్రతినిధులు రాజలింగయ్య, సోమయ్య, శరత్ నేత్ర వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాలనీ వాసులకు పారిశుద్ధ్యంపై అవగాహన



**వరంగల్ సిటీ, జూన్15(ప్రజాజ్యోతి):**
నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట తెలంగాణ కాలనీలో ఆదివారం 'వందరోజుల కార్యాచరణ ప్రణాళిక' లో భాగంగా కాలనీ వాసులకు పారిశుద్ధ్యం నిర్వహణపై అవగాహన కల్పించారు. మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వి కర్ణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలనీ అధ్యక్షులు భూక్య హరిలాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య ప్రాముఖ్యత గూర్చి అవగాహన కల్పిస్తూ రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు తగు సూచనలు ఇచ్చారు . మలేరియా, డెంగ్యూ నివారణ మరియు దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి స్వచ్ఛభారత్ నినాదాలను ఇవ్వడం జరిగింది. తదనంతరం జవాన్ మైదం అశోక్ సూచనల మేరకు శానిటరీ వర్కర్లు డ్రైనేజీ కాలువలను శుభ్రపరచి, మోరీల పక్కన పేరుకుపోయిన గడ్డిని తొలగించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి పినగాని కరుణాకర్, కుమారస్వామి, ఆసం విశ్వకుమార్, రావుల రంగారావు, సుధీర్ బండి పద్మ, ఆముదాల అమరావతి, సౌమ్య, లావణ్య మరియు మున్సిపాలిటీ సిబ్బంది, వర్కర్లు జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధనకు ఉద్యమించాలి

**తొర్రూరు,జూన్15(ప్రజాజ్యోతి):**



బీసీలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమించాలని బీసీ నాయకుడు జక్కుల లింగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బీసీల చైతన్యమే ప్రధాన లక్ష్యంగా ప్రముఖ సామాజికవేత్త కటకం నర్సింగరావు స్థాపించిన మన ఆలోచన సాధన సమితి ( మాస్ ) బీసీ ఆర్గనైజేషన్ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జక్కుల లింగయ్య మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి ముఖ్య లక్ష్యం తెలంగాణలోని బీసీ లందరిని ఏకంచేసి రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తూ , బీసీ రాజ్య స్థాపనకి కృషి చేయడమేనన్నారు. తొర్రూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని ఫతేపురం గ్రామంలో కూడా మన ఆలోచన సాధన సమితి (మాస్) జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో జక్కుల లింగన్న యాదవ్, కొండ సతీష్, వల్లపు నవీన్, చిత్ర శ్రీనివాస్, మాధవ్, మార్గ పరశురాములు, ఆకుల అశోక్ పాల్గొన్నారు.

# రాయపర్తి మండలం ఎస్సై ముత్యం రాజేందర్‌ను సన్మానించిన శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు

**రాయపర్తి జూన్ 15 ప్రజాజ్యోతి:**శ్రీకృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో



ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలో నూతన ఎస్సై గా బాధ్యతలను స్వీకరించిన ముత్యం రాజేందర్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దమనుషులు ,అధ్యక్షులు కుంట హనుమంతు, ఉపాధ్యక్షులు కసరబోయిన శీను, ప్రధాన కార్యదర్శి చందు సతీష్, పెద్ద గొల్ల రాజాలు ,గొల్ల ధర్మయ్య ,కుమార్ ,మాజీ అధ్యక్షులు బండి లింగయ్య, బక్కతట్ల సాయిలు, మద్రి వెంకటేశం ,చందు మల్లయ్య, చిన్నాల ఉప్పలయ్య, కుంటప్రభాకర్ వెలుపుల రాజు ,చిన్నాల యాదగిరి, కత్తుల వెంకన్న, కసరబోయిన సాంబరాజు బక్కతట్ల వెంకనా సుధాకర్ దండిగ యాకయ్య కుంట రాజేష్ నిమ్మల శేఖర్, సాయిలు కసరబోయిన కుమార్, కసరబోయిన రామచందర్ తది తరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**మండల కాంగ్రెస్ నాయకులు**



**రాయపర్తి ,జూన్ 15, ప్రజాజ్యోతిః** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతర్గత విభేదాలను సైనికుల పనిచేస్తుంది ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఎంపిటిసిల కోఆర్డినేటర్ మచ్చ నిలయ అన్నారు. శుక్రవారంపాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండలం తిరుమలాయపల్లి ఎంపిటీసీ పరిధి లోని గ్రామాలైన గన్నారం, తేట్టకుంట తండా ముఖ్య కార్యకర్తల సమావేశం తిరుమలాయపల్లి ఎంపిటీసీ కో-ఆర్డినేటర్ మచ్చ నీలయ్య సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగారాయపర్తి మండల ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మరియు మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డిఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గ్రామంలో కార్యకర్తలకు, లీడర్లకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా మాట్లాడి చర్చించుకోవాలి ఎలాంటి పరిస్థితిలోనైనా కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను రాబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెల్పించుకోవాలి అని ,సమీక్ష సమావేశంలో మాట్లాడిన నాయకులం ధరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల గెలుపు కొరకు యూత్ నాయకులు కష్టపడాలి

**- యూత్ కాంగ్రెస్ అభివృద్ధిపై స్టేట్ అధ్యక్షుడితో చర్చ**

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**



**ఆత్మకూరు, జూన్ 15 (ప్రజాజ్యోతి)::** ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. ఆదివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ సూచనలతో పరకాల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి యూత్ కాంగ్రెస్ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు ముఖ్య పాత్ర పోషించి యూత్ కాంగ్రెస్ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. రాబోయే కాలంలో యువజన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్రంలో బంగారు భవిష్యత్తు ఉంటుందని భరోసానిచ్చారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కమిటీల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ సమావేశంలో అనంతుల భరత్ కుమార్, స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎర్రమల్ల రాంరెడ్డి, పరకాల నియోజకవర్గ నాయకులు పోలేపాక కార్తీక్, శ్రీనాథ్ తదితర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్న పోలీస్ కమిషనర్



**వరంగల్ సిటీ, జూన్15(ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్నారు.ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హై బ్లడ్ డోనార్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. అధిక సంఖ్యలో రక్తదానం చేయడానికి ప్రోత్సహించి, రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలను అవగాహన పరిచినందుకు గాను పోలీస్ కమిషనర్ ఈ అవార్డును అనుకున్నారు.

# కిక్ బాక్సింగ్ లో చిచ్చర పిడుగులు




**భీమదేవరపల్లి జూన్ 15 ప్రజా జ్యోతి....** మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన గురు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు హనుమకొండ జిల్లాలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. అందులో అండర్-8 విభాగంలో కనగ%శీ%డ్ల దర్శ్ హార్ట్ స్టైల్ కట్టాస్ లో ప్రథమ బహుమతి అందుకున్నాడు. అండర్ -9 లో బాలికల నర్సింగ్ రోజా బవజ్ఞ హార్ట్ స్టయిల్ కట్టసులో, బాలల విభాగంలో అర్జున్, అండర్ 14లో రక్షిత వీరంత ప్రథమ బహుమతి అందుకున్నారు.తమ చిన్నారులు చిన్ననాటి నుంచి ఇలాంటి స్వయం రక్షణ కలిగిన విద్యను నేర్చుకోవడంతో పాటు పతకాలు సాధించడం ఏంతో సంతోషంగా ఉందని వారి తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.తమ పిల్లలు రానున్న రోజుల్లో దేశానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కోచ్ సిరిగిరి సాంబశివ ఉన్నారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం



**రఘునాథపల్లి, జూన్ 15( ప్రజాజ్యోతి)ః** రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామంలో తేదీ 10-6-2025 రోజున సిద్దిపేట హైవే లో గబ్బెట్ట గ్రామానికి చెందిన కొడిశాల కుమారస్వామి మరణించినాడు దీనికి స్పందించిన జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తన చిన్ననాటి స్నేహితులు వారికి తోచిన ఆర్థిక సహాయం 90 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్నేహితులందరూ కలిసి మాట్లాడుతూ సంతోషంలోనే కాదు ఆపదలో కూడా స్నేహమే మొదటి స్థానంలో నిలుస్తుందని అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలబడటం ద్వారా స్నేహితులందరికీ ఒక గొప్ప అనుభూతి కలుగుతుంది అన్నారు అదేవిధంగా కుటుంబ యజమానిని కోల్పోవటం ద్వారా ఆర్థిక మానసిక స్థితిగతులను మార్చడంలో స్నేహితులే మొదటి వరుసలో నిలబడటం అనేది ఒక గొప్ప విషయంగా భావిస్తున్నాను అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఉండబడిన స్నేహితులు వారి వారి కుటుంబాల స్నేహితులకు చేదోడువాదోడుగా నిలబడడం ద్వారా సమాజాభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తన చిన్ననాటి స్నేహితులు గద్దల.కిషోర్ కంతి, రాజయ్య కలకోట. ఏకాంతం దామెర.పరమేశ్వర్ కొమ్ముల, రంజిత్ కిషన్ రావు, మాదారపు,ప్రేమ్ గుండె. విజయ్ పుట్టల. సత్యం మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న భూపాలపల్లిలో డిప్యూటీ సీ.ఎం భట్టి విక్రమార్కపర్యటన

**- పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ పిలుపు..**



**భూపాలపల్లిటౌన్, ప్రజా జ్యోతి 15 జూన్ 2025ః** ఈనెల 17 మంగళవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మంగళవారం రోజున ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.200 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరునగర్ 8 ఇంక్లైన్ రోడ్డులో చర్చి ఎదురుగా ఉన్నటువంటి మైదానంలో మంజూరునగర్(భూపాలపల్లి), ధర్మరావుపేట(గణపురం మండలం), నవాబుపేట(చిట్యాల మండలం) గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెన్కో లో సింగరేణి మరియు జెన్కో అధికారులతో వేరువేరుగా నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.మొరంచపల్లి గ్రామం నుండి మంజూరునగర్ లోని సభావేదిక వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. మంజూరునగర్ లోని సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం అనంతరం మంజూరునగర్ లోని సభా ప్రాంగాణాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి, జెన్కో పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూన్ 15 ప్రజాజ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం దుబ్బ తండా గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటిశ్రీనివాస్ రెడ్డి దుబ్బ తండాలోఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధిత కుటుంబాలను వారి ఇళ్లలోకి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగాతాజా మాజీ సర్పంచ్ దేదావత్ కమల,గ్రామ పార్టీ అధ్యక్షులు దేదావత్ జగన్,దేదావత్ శాంతమ్మ ఇటీవల వివిధ కారణాల వల్ల అనారోగ్యం తో చికిత్స తీసుకోగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, ఆనంతుల కృష్ణ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, ఎండీ యూసఫ్మండల పార్టీ యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, జాటోత్ అనిల్, దికొండ సంతోష్,తాజా మాజీ సర్పంచ్ దేదావత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు జగన్ పార్టీ ముఖ్య నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణకు ప్రజల సహకారం అవసరం

**- వరంగల్ ఏసిపి నందిరాం- శాంతినగర్ కాలనీ వాసులను అభినందించిన పోలీసులు**




**వరంగల్ సిటీ, జూన్15(ప్రజాజ్యోతి):**
వరంగల్ నగరంలో దొంగతనాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. నగరంలోని దేశాయిపేట 80 ఫీట్ రోడ్డు, సెకండ్ బ్యాంక్ కాలనీ, శాంతినగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మట్టేవాడ సిఐ గోపి, పోలీస్ సిబ్బంది పాల్గొని దొంగతనాల నివారణ జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లకు తాళాలు వేసినట్టు బయటకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకావాలన్నారు. ఇంటి ముందు న్యూస్ పేపర్స్ కానీ, పాల ప్యాకెట్లు గాని మీరు బయటికి వెళ్లినట్టు కనిపించే ఏ సంకేతాలు ఉండరాదు. తాళాలు వేసి బయటకు వెళ్ళినప్పుడు మీరు ఇంట్లో ఉన్నప్పుడు ఎలాంటి వాతావరణ ఉంటుందో అలాంటి వాతావరణమే ఉండే విధంగా చూసుకోవాలి. ఇంటి లోపల, చుట్టుపక్కల లైట్లు వేసుకోవాలి. ఊరెళ్లినప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదు. ఎవరైనా అనుమానితులు మీ ఏరియాలో సంచరించిన, పాత వస్తువులు కొనడానికని ఎవరైనా అనుమానంగా సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రతి ఒక్కరు తమ వీధిలో ఇంటి ఎదురుగా విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇదే కాలనీలో ఒకరి ఇంట్లో 10లక్షల దొంగతనం జరిగితే సీసీ కెమెరా దొంగను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఆడపిల్లలు బయటికి వెళ్ళినప్పుడు ఆభరణాలు ధరించినప్పుడు అనుమానిత వ్యక్తులు కనబడ్డ అప్రమత్తంగా ఉండాలి. చున్నీని పూర్తిగా చుట్టుకొని ఉండాలి. వీలైనంతవరకు ఎవరినైనా తోడుగా తీసుకొని వెళ్ళాలి. నిజంగా చైన్ స్నాచింగ్ జరిగినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా చీకటి ప్రాంతంలో సంచరించినప్పుడు ఇంకా మరింత అప్రమత్తంగా ఉండాలి. మీరు బయటకు వెళ్ళినప్పుడు మీ చుట్టుపక్కల వారిని గమనించమని చెప్పండి వీలైతే ఒక వీధికి ఒక వాచ్మెన్ చొప్పున లేదా యువకులు రాత్రి వేళల్లో సంచరించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉన్నట్లయితే లేదా అనుమానితుల సమాచారం అందించినట్లయితే పోలీసులు వెంటనే మీకు రక్షణగా నిలబడతారని అన్నారు. మీ యొక్క భద్రత మా యొక్క బాధ్యత అని ఏసిపి నందిరాం నాయక్ ప్రజల్లో చైతన్యంలో కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు కాలనీవాసులను సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అంతరాష్ట్ర దొంగలను పట్టించినందుకుగాను సత్కరించారు. శాంతినగర్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సిఐ గోపి, ఎస్ఐ సాంబయ్య సందర్శించి కాలనీవాసులను అభినందించారు. కాలనీలో దొంగతనం చెందిన అంతరాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నటువంటి ఎస్ఐ నవీన్, పిసి అలీ భాయ్, హరికాంత్, రాజేష్ లను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, కాలనీ పెద్దలు మారుపాక సుధాకర్ రెడ్డి, వేణు, పొన్నం నాగరాజు, బుచ్చిరెడ్డి, అచ్చ మధు, సురేందర్, హరినాథ్, దామోదర్, రామస్వామి, లక్ష్మీనారాయణ, సారంగం, ధర్మేంద్ర, ఆడెపు రవీందర్, భయ్యా స్వామి, బుజ్జ ప్రభాకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలోఅసిస్టెంట్ కమాండెంట్ ఆబ్లిక్ డిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ తిరుపతి పూజలు



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 15:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో అసిస్టెంట్ కమాండెంట్ ఆబ్లిక్ డిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ పైడిపెల్లి తిరుపతి కుటుంబ సమేతంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని డిఎస్పీ తిరుపతి ఈ సందర్భంగా అన్నారు.

# కోటగుళ్లలో హైదరాబాద్ సిసిఎస్ అడిషనల్ ఎస్పి పూజలు



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 15:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం హైదరాబాద్ సిసిఎస్ అడిషనల్ ఎస్పి గాదరి మనోహర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 15:**భూపాలపల్లి జిల్లాకు ఈనెల 17 మంగళవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు జెన్కో సింగరేణి సమీక్షా సమావేశంలో పాల్గొనుట విచ్చేయనున్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క భూపాలపల్లి జిల్లా కేంద్రం లో మంజూరు నగర్ లో (సింగరేణి హాస్పిటల్ ) దగ్గరలి నిర్వహిచే భారీ బహిరంగ సభకు, మోరాంచ పల్లి గ్రామం నుండి భారీగా బైక్ ర్యాలీ తో సభ స్థాలి కి వెళ్లాలని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ గారు పిలుపునిచ్చార కావున గణపురం మండల కేంద్రం నుండి అన్ని గ్రామాల నుండి బైకు లతో మల్లు బట్టి విక్రమార్కగారికి మోరాంచ పల్లి గ్రామం నుండిలి భారీ ఎత్తున స్వాగతం పలకాలని కోరుచున్నాము కావున కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు. మహిళ నాయకులు. యువజన కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు.

## కార్యకర్తలకు అండగా చల్లా..

**కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**



**పరకాల, జూన్ 15, ప్రజాజ్యోతి**
హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు వంగ మొగిలి, వంగ బొందయ్య, కన్నెబోయిన చంద్రయ్య,నార్లపూర్ గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన పరకాల భాగ్యలక్ష్మి, శనిగరం సాంబయ్య, కొత్తపల్లి సాంబయ్య, మాచర్ల లక్ష్మీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 15, ప్రజా జ్యోతి.**
"పనికోసం కాదు...పనితనం కోసం వస్తున్నారు", "ప్రగల్భాలు కాదు పథకాల అమలే ముఖ్యం" అని నమ్మిన నాయకులు ఇప్పుడు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. ఉద్యమం పేరుతో కాలయాపన చేసి ప్రజలను వంచించిన నేతలకు బై చెప్పి, అభివృద్ధి మార్గదర్శకుడైన నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు ప్రముఖులు కాంగ్రెస్ గూటికి చేరారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ బాపూజినగర్‌కు చెందిన బీఆర్ఎస్ ఉద్యమ నాయకులు, జంబావి సంఘ ప్రముఖులు హనుమకొండ బాల సముద్రంలోని క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, నాయకులు సిరిల్ లారెన్స్, దొంగల కుమార్ యాదవ్, సిలివేరు విజయ్ భాస్కర్, తమ్మడి మధు, పోగుల శ్రీనివాస్, మాతంగి స్వామి, సల్లూరి నగేష్, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, దార్ల రాజ్ కుమార్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేము ఊరికిచ్చి కొడితే
# జిల్లాలో ఒక్కరు ఉండరు..

### మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులపై నాయిని ఫైర్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజాజ్యోతి) :**
హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ దొంగలే దొంగ దొంగ అంటే భుజాలు పిసుకున్నట్లు ఉందని వారి హయాంలో చేసిన అవినీతి గుర్తుకు వచ్చి చేతులు పిసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓరువలేని బి ఆర్ ఎస్ నేతలు బురద జల్లే మాటల్లో మాట్లాడడం సరికాదు అని మీడియా సమావేశంలో నాయిని ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రకాళి చెరువులో జరుగుతున్న పనులలో ఎలాంటి అవినీతి లేదు అని అవినీతి చూపిస్తే దేనికైనా సిద్ధమని బహిరంగ చర్చకు బి ఆర్ ఎస్ నాయకులు సిద్ధమేన అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై ఇలాంటి అవినీతి ఆరోపణలు చేస్తే ఉరికిచ్చి కొడితే జిల్లాలో ఒక్కరు కూడా ఉండాలని ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడిపల్లె రెడ్డి సంఘం అధ్యక్షుడిగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నిక

**-ఉపాధ్యక్షులుగా అనుమడ్ల కనకారెడ్డి,నల్లాల రాజిరెడ్డి - కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డిలు ఎన్నిక**

**చిగురుమామిడి జూన్ 15(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులుగా పింగిలి సంపత్ రెడ్డి ఎన్నికయ్యారు.ఆదివారం జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా అనుమండ్ల కనకరెడ్డి,నల్లాల రాజిరెడ్డి,కార్యదర్శిగా కాటం రత్నాకర్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా నాగెల్లి రాజిరెడ్డి డైరెక్టర్లుగా శ్యామకూర సంపత్ రెడ్డి,శ్యామకూర మోహనరెడ్డి,కాటం శ్రీనివాస్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామఅధ్యక్షులు పింగిలి సంపత్ రెడ్డి మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు రుణపడి



ఉంటామని,ఐకమత్యంతో సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రాంతాల మహిపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంది రాజిరెడ్డి,మాజీ అధ్యక్షులు నల్లాల మధుసూదన్ రెడ్డి,మోరపల్లి సంపత్ రెడ్డి,రాజిరెడ్డి, పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్లిన కలెక్టర్ ను
## కలిసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 15, ప్రజా జ్యోతి**
ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్లిన హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను ఆదివారం రోజు క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఈ.వి.శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# అన్నదాతలకు తీపి కబురు!
### రైతు భరోసాపై చిగురిస్తున్న ఆశలు

**సాగు భూమి అంతటికీ పెట్టుబడిసాయం**

**స్థానిక సంస్థల ఎన్నికల వేళ ప్రభుత్వం నిర్ణయం**

**20న పీఎం కిసాన్ యోజన సైతం**

**వరంగల్ :** వానాకాలం సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం రైతులకు తీపి కబురు చెప్పే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూ ల్ రానుండటం, పల్లెలతో ముడిపడి ఉన్న ఎన్నికలు కావడంతో రైతుభరోసాను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఈనెల 16న మధ్యాహ్నం క్యాబినెట్ మీటింగ్‌తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఎం నిర్ణయం ప్రకటిస్తారని రైతులంతా ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల్లో భాగమైన జిల్లాపరిషత్, మండలపరిషత్ పాలకవర్గాల ఎన్నికల అనంతరం గ్రామ పం చాయతీలకు సర్పంచ్, పట్టణాలకు మునిసిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలో రైతుభరోసా సాయం మంజూరుపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. గత యాసంగిలో కేవలం నాలుగు ఎకరాల వరకే ప్రభుత్వం రైతుభరో సా నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. దీంతో మిగతా రైతులంతా నిరుత్సాహం చెందారు. అయితే ఈసారి రైతుభరోసా కోసం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకొని ఎకరాలతో నిమిత్తం లేకుండా అందరి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చర్చ సాగుతోంది. జిల్లాలో మొత్తం 21.50లక్షల ఎకరాలకు పైగా సాగు భూమి ఉండగా పట్టాదారులు 11,56,800 మంది వరకు ఉన్నారు. అందులో నల్లగొం డ జిల్లాలో 5,65,788 మంది పట్టాదారులు, యాదాద్రి జిల్లాలో 2,84,250 మంది, సూర్యాపేట జిల్లాలో 3,06,760 మంది పట్టాదారులు ఉన్నారు. వీరందరి బ్యాంకు ఖాతాల్లో రైతుభరోసా నగదు జమ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. సాగుచేసే భూమి అంతటికీ పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. గతంలో ప్రభుత్వం ఏ మేరకు రైతుభరోసా ఇస్తుందనే దానిపై ఓ నిర్ణయానికి రాకపోవడంతో ప్రతీ సీజన్‌లో రైతులు ఆందోళనకు గురయ్యారు. దీంతో గుట్టలు, వెంచర్ భూములకు సైతం పెట్టుబడి సాయం అందిందని నాడు కాంగ్రెస్ నాయకులు ఆందోళనలు నిర్వహించారు. గతం ప్రభుత్వ హయాంలో ప్రజాధనం వృథా అయిందని భావించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో డివిజన్ల వారీగా రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ చేసింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఇప్పటికీ ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయాన్ని చెల్లిస్తారనేదానిపై స్పష్టత లేదు. గత రెండు రోజులుగా మాత్రం సాగు చేసే భూమి మొత్తానికి ఈ వారం రోజుల్లోపై రైతుభరోసా చెల్లిస్తామని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుందనే వార్తలు రావడంతో రైతుల్లో ఆశలు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ యోజనకు సంబంధించిన పెట్టుబడి సాయం నగదు ఈ వారంలోనే రైతుల కు అందనుంది.